


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 20-07-2026 | పేజీలు :08


## యాదాద్రి ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా విజయేందర్ ప్రమాణ స్వీకారం

**యాదగిరిగుట్ట, జూలై 19 (విజన్ఆంధ్ర)**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యుడిగా తూళ్ల విజయేందర్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 11న జరిగిన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అనివార్య కారణాలతో హాజరుకాలేకపోవడంతో, ఆయన అభ్యర్థన మేరకు ఆదివారం ఆలయ ప్రధానాలయం ముఖ మండపంలోని బంగారు వాకిలి ప్రాంగణంలో ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించారు.ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం విజయేందర్, ఆయన కుటుంబ సభ్యులకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి జే. భవానీ శంకర్ (ఐఏఎస్) ఆయనతో ధర్మకర్తల మండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమం అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఈఓ స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని విజయేందర్‌కు అందజేశారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలి

### ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**తిరుమలగిరి, జూలై 19 (విజన్ ఆంధ్ర):** తిరుమలగిరి మున్సిపాలిటీ పరిదిలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 315, 316 పోలింగ్ కేంద్రాల్లో డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని ఆయన ప్రత్యక్షంగా తనిఖీ చేసిఅధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా (మిగతావార్త 2వ పేజీలో )

## ఎల్‌నినో ప్రభావంపై ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి సమీక్ష

### నేడు ఉదయాదిత్య భవన్ లో ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూలై 19 (విజన్ ఆంధ్ర)**



ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణ ప్రణాళికపై నేడు ఉదయాదిత్య భవన్ లో నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.ఈ సమీక్షలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు,శాసన మండలి సభ్యులుశాసనసభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులు,ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు.ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదివారం జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు.నేడు మధ్యాహ్నం12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ సమీక్షలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు,భూగర్భ జలాలు, తాగునీటి నిర్వహణ, వ్యవసాయం,ఉద్యాన, పశుసంవర్ధక,ఇరిగేషన్, విద్యుత్తు,వైద్య ఆరోగ్య తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖలకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక,గత సంవత్సర పరిస్థితులతో పోలిక, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా సూచనలు, సలహాలు కూడా నివేదికలో పొందుపరచాలని సూచించారు.నల్గొండ, సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల వారిగా ఎల్‌నినో ప్రభావిత పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా అధికారులందరూ సోమవారం జరిగే సమీక్ష సమావేశానికి తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.మంత్రులు,ప్రజా ప్రతినిధులు ఈ సమీక్షలో భాగంగా ఎల్‌నినో పరిస్థితులనుఎదుర్కొనేందుకు జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళికపై అధికారులకు దిశా, నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు.ఇదే రోజు ప్రతి సోమవారం యదావిధిగా నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని, దీనిని జిల్లా రెవెన్యూ అధికారి నిర్వహించాలని ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణలో యువత భాగస్వామ్యం అవసరం

### డా.వర్రె వెంకటేశ్వర్లు

**సూర్యాపేట, జూలై 19 (విజన్ ఆంధ్ర):**


సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో యువత వాటికి బానిస కాకుండా కాపాడేందుకు పోలీసులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంఉందని రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీసభ్యులు, మాజీ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం జమ్మిగడ్డ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసుల పాత్ర ఎంత ముఖ్యమో, అదే స్థాయిలో యువత, తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి వర్గం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా, విక్రయాలపై రాష్ట్ర పోలీసు శాఖ ఇప్పటికే కఠిన చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ చర్యలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని, ఇందుకు కృషి చేసిన పోలీసు అధికారులు, సివిల్ సొసైటీ సంస్థలు, మీడియా ప్రతినిధులను ఆయన అభినందించారు. అందుకు అనుగుణంగా ప్రస్తుత తెలంగాణ డీజీపీ, అప్పటి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఐపీఎస్ నాయకత్వంలో మాదక ద్రవ్యాల నియంత్రణలో హైదరాబాద్ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. ఆయన రూపకల్పన చేసిన హెచ్



న్యూ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల నిర్మూలన, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, కట్టుదిట్టమైన అమలు చర్యల ద్వారా విశేష ఫలితాలు సాధించారు. ఈ కృషికి గుర్తింపుగా వరల్డ్ పోలీస్ సమ్మిట్ 2025 లో ప్రతిష్మాత్మక 'ఎక్సలెన్స్ ఇన్ యాంటీ-నార్కోటిక్స్ అవార్డు' లభించడం తెలంగాణ పోలీసు శాఖకు గర్వకారణంగా నిలిచింది.ప్రభుత్వంతో పాటు కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అవసరమైతే కళాశాల స్థాయిలో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని డా. వెంకటేశ్వర్లు అన్నారు. పోలీసు అధికారులు క్రమశిక్షణ, నిష్పాక్షికత, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వర్తించినప్పుడే ప్రజల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం (మిగతావార్త 2వ పేజీలో )

## విక్రమ్-1లో చింతలపాలెం వాసి ముద్ర

**చింతలపాలెం, జూలై 19 (విజన్ ఆంధ్ర) :**




సూర్యాపేట జిల్లా లో మారుమూల చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన యువ ఇంజినీర్ గంధం లక్ష్మీనాథ్ భారత అంతరిక్ష రంగంలో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ ప్రతిష్మాత్మకంగా అభివృద్ధి చేస్తున్న విక్రమ్-1 రాకెట్ ప్రాజెక్టులో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ చింతలపాలెం మండలం ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో చాటుతున్నారు. చింతలపాలెం గ్రామానికి చెందిన గంధం శ్రీను, శ్రీవాణి దంపతుల కుమారుడైన లక్ష్మీనాథ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని స్కైరూట్ ఏరోస్పేస్‌లో ఎలక్ట్రికల్ హార్నెస్ డిజైన్ అండ్ ఇంటిగ్రేషన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. రాకెట్‌లోని విద్యుత్ వ్యవస్థల రూప కల్పన, వైరింగ్ నెట్‌వర్క్ అభివృద్ధి, వివిధ ఉపవ్యవస్థల సమన్వయం, ఇంటిగ్రేషన్ ప్రక్రియలు, ప్రయోగానికి (మిగతావార్త 2వ పేజీలో )

## పెండెం జగదీశ్వర్ సాహిత్య సేవ చిరస్మరణీయం

### తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.ఏనుగు నరసింహారెడ్డి

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,జులై 19 (విజన్ ఆంధ్ర)



బాల సాహితీరత్న పెండెం జగదీశ్వర్ బాల సాహిత్యానికి చేసిన సేవ చిరస్మరణీయమని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.ఏనుగు నరసింహారెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండలోని యూటీఎఫ్ భవన్ లో డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షతన జరిగిన పెండెం జగదీశ్వర్ స్మారక ఏడవ జాతీయ పురస్కార ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగు బాల సాహిత్యంలో పెండెం అనేక ప్రయోగాలు చేశారని కొనియాడారు.ప్రత్యేకించి తెలంగాణ భాషలో పిల్లలకు కథలు రాసిన మొదటి వ్యక్తిగా నిలిచారన్నారు.నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు విభాగం సహసంపాదకులు ప్రముఖ బాలసాహితీవేత్త డాక్టర్ పత్తిపాక మోహన్ కు పెండెం జగదీశ్వర్ బాల సాహిత్య పురస్కారాన్ని 2026 సంవత్సరానికి అందజేశారు. ఈ పురస్కారం కింద ఐదువేల రూపాయల నగదు,సన్మాన పత్రం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్ మాట్లాడుతూ జగదీశ్వర్ పేరిట పురస్కారం అందుకోవడం సంతోషదాయకం అన్నారు.ఈ పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి యాదగిరి రెడ్డి,మునాస్ వెంకట్,డాక్టర్ పగడాల నాగేం దర్,కుకుడాలగోవర్ధన్, మాదగానిశంకరయ్య, పెరుమాళ్ళ ఆనంద్, డా.సాగర్ల సత్తయ్య,కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,పెందోట సోము,డా. ఉప్పల పద్మ,ఎడ్ల సైదులు, ముక్కామల జానకి రామ్, దాసరి శ్రీరాములు, బండారు శంకర్,బాసరాజు యాదగిరి, పాల్గొన్నారు.

## కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలి

నాగార్జునసాగర్, జూలై 19 (విజన్ ఆంధ్ర):



హాలియా కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ,బీసీ గర్ల్స్ హాస్టల్,ఎస్సీ బాయ్స్ హాస్టల్ లల్లో ఆదివారం నాడు సర్వే నిర్వహించి ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ ఎస్సీ,బీసీ బడుగు బలహీన వర్గాలు చదువుకునే హాస్టల్ లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ ,మెస్ ఛార్జీలను పెంచాలని విద్యా సంవత్సరం ప్రారంభమై 40 రోజులు అవుతున్న నేటికీ విద్యార్థులకు నోటు బుక్స్,బట్టలు,బెడ్ షీట్స్ ప్లేట్లు, పెట్టెలు, గ్లాసులు ఇవ్వలేదని,విద్యార్థులకు సరిపడా బాత్రూమ్స్ మరుగుదొడ్లు లేవని,ఫిల్టర్ వాటర్ లేక బోర్ నీళ్లు తాగుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,బీసీ,ఎస్టీ,మైనార్టీ,విద్యార్థులు చదువుకునే వసతి గృహాలలో ఖాళీగా ఉన్న వర్కర్ పోస్టులను,నైట్ డే వాచ్మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,వార్డెన్లు స్థానికంగా ఉండటం లేదని వారానికి ఒకటి,రెండు రోజులు మాత్రమే హాస్టల్ కి వచ్చి పోతున్నారని,పై అధికారుల పర్యవేక్షణ లోపించిందని నెలలు గడిచిన హాస్టల్ కి రావడం లేదని ఆయన అన్నారు,విద్యార్థుల బాగోగులు పట్టించుకునే వారు కరువయ్యారని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వటం లేదని,విద్యార్థులకు జ్వరాలు,సీజనల్ వ్యాధులు వచ్చిన పట్టించుకునే వారే లేరని మెడికల్ చెకప్ లు రెగ్యులర్గా చేయడం లేదని అన్నారు,విద్యార్థులకు అన్ని రకాల ఆట వస్తువులు లేవని,కరెంటు పోతే ఇన్వెటర్ లేక చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని,ప్రతి హాస్టల్లో ట్యూషన్,లైబ్రరీ న్యూస్ పేపర్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగర్జున,అనుముల మండల అధ్యక్షులు కొమ్ము జీవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు ‘ధరల మంట.. మధ్యాహ్న భోజన ‘అమ్మల’ ఆవేదన!”

పెన్ పహాడ్, జులై 19 ( విజన్ ఆంధ్ర )



బహిరంగ మార్కెట్లో కోడిగుడ్డు ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు దూసుకుపోతుంటే, ప్రభుత్వాలు మాత్రం మధ్యాహ్న భోజన పథకానికి కేటాయించే బడ్జెట్‌ను పెంచకపోవడం నిర్వాహకులను నిలువునా ముంచుతోంది. ప్రస్తుతం మార్కెట్లో ఒక్కో కోడిగుడ్డు విల్లం లేదా రీటైల్ ధర ఏకంగా 7 నుండి 8 రూపాయల వరకు పలుకుతోంది. కానీ, ప్రభుత్వాలు మాత్రం మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ఒక్కో గుడ్డుకు కేవలం గరిష్టంగా 6 రూపాయల లోపే కేటాయిస్తున్నాయి. ఈ భారీ వ్యత్యాసం కారణంగా బడి పిల్లలకు వారానికి మూడు రోజులు మెనూ ప్రకారం గుడ్డు వడ్డించడం నిర్వాహకులకు కత్తిమీద సాములా మారింది. ప్రతి గుడ్డుపై 2 నుండి 3 రూపాయల వరకు సొంతంగా నష్టం భరించాల్సి వస్తోందని, దీనికి తోడు గుడ్లను ఉడికించడానికి అయ్యే గ్యాస్, కార్మికుల కూలి ఖర్చులు కూడా ఈ అరకొర నిధుల్లోంచే పెట్టాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు కూడా నెలల తరబడి పెండింగ్‌లో పడుతుండటంతో ఏజెన్సీల నిర్వాహకులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. అంగళ్లలో అప్పులు పుట్టక, వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చి పిల్లలకు భోజనం పెట్టలేక సతమతమవుతున్నారు. ప్రభుత్వాల మొండి వైఖరి వల్ల కొన్ని ప్రాంతాల్లో పాఠశాలల మెనూల నుంచి కోడిగుడ్లు పూర్తిగా మాయమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికైనా పాలకులు వాస్తవ మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకుని, కోడిగుడ్డు కేటాయింపుల బడ్జెట్‌ను తక్షణమే పెంచాలని, అలాగే పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేసి మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలని విద్యారంగ నిపుణులు, సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## తొలి బోనంను సమర్పించిన కౌన్సిలర్ బెండ స్వరూప లాల్ రాజ్

భువనగిరి, జూన్ 1 9(విజన్ ఆంధ్ర):



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు, వార్డ్ కౌన్సిలర్ బెండే స్వరూప లాల్ రాజ్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు తొలి భవనంను కోట మైసమ్మ తల్లికి ఇందిరా నగర్ లో, నల్ల పోచమ్మ తల్లికి బహర్ పేట కోమటివాడ లో ,ఎర్ర పోచమ్మ తల్లికి సమ్మద్ చౌరస్తా వద్ద గ్రామ దేవతలకు బోనం సమర్పించినారు.బోనం అంటే “భోజనం” అనే పదం నుండి వచ్చింది అనే నానుడి. అమ్మవారికి సమర్పించే ప్రత్యేక నైవేద్యం. దీన్ని కుండలో వండి, పసుపు, కుంకుమ, వేపాకులు, బెల్లం, పాలు కలిపి అమ్మవారికి సమర్పిస్తారు.ముఖ్యంగా ఈ బోనం పండుగ తెలంగాణలో చాలా ప్రసిద్ధి. హైదరాబాద్, సికింద్రాబాద్, గోల్కొండ, ఉజ్జయిని మహం కాళి ఆలయాల్లో ఆషాఢ మాసంలో పెద్ద ఉత్సవంగా జరుపుకుంటారు. ఆషా ఢ మాసం అంటే జూన్–జూలై నెలల్లో. ఆషాఢ శుక్ల పక్షం నుండి మొదలై నెలంతా ఆదివారాలు ప్రధానంగా జరుపుకుంటారు. దీన్ని “ఆషాఢ జాతర” అని కూడా అంటారు. కొత్త కుండకు పసుపు రాసి, దాని మీద దీపం, వేపాకులు, పూలు పెడతారు.ఆడవారు తలపై కుండ పెట్టుకొని డప్పు చప్పుళ్లతో, పాటలు పాడుతూ ఆలయానికి వెళ్తారు. అమ్మవారికి బోనం సమర్పించి, కోడి, మేక బలి ఇచ్చే సంప్రదాయం కూడా కొన్ని చోట్ల ఉంది. ఆఖరి రోజు “రంగం” అంటే భవిష్యత్తు చెప్పే కార్యక్రమం ఉంటుంది. ఇది గ్రామ దేవత అయిన మహంకాళి/పోచమ్మ/ఎల్లమ్మ తల్లిని సంతోషపెట్టడానికి చేసే మొక్కు. ఊరికి కష్టాలు, రోగాలు రాకుండా అమ్మవారు కాపాడాలని వేడుకుంటారు. ఇది ఆడవారి పండుగ . అనంతరం కౌన్సిలర్ బెండే స్వరూప లాల్ రాజ్ మాట్లాడుతూ అమ్మవారు భువనగిరి మున్సిపాలిటీ పరిధిని చల్లగా దీవించాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలు పండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణలో యువత భాగస్వామ్యం అవసరం

పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే పోలీసు శాఖకు నిజమైన బలమని, అదే పోలీసు అధికారులకు గౌరవాన్ని తీసుకువస్తుందని తెలిపారు.పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కొన సాగిస్తూ, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవా లని ఆయన సూచించారు. పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ పోలీసు వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్న ఆయన, దేశంలో శాంతి భద్రతలు నెలకొనడం, అవినీతిరహిత సమాజ నిర్మాణం కోసం విద్యా వంతులు, మేధావులు, సామాజిక సంస్థలు, మీడియా ప్రతినిధులు తమ వంతు బాధ్యతగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా కార్యదర్శి దండా వెంకట్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు గుంటకండ్ల ముకుంధరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రావుల రాంబాబు, నియోజకవర్గ అధ్యక్షులు బంగారు శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పిడమర్తి ఉపేందర్, బైరు వెంకన్న పాల్గొన్నారు.

## విక్రమ్-1లో చింతలపాలెం వాసి ముద్ర

ముందు నిర్వహించే సాంకేతిక పరీక్షలు వంటి అత్యంత కీలక విభాగాల్లో తన ప్రతిభను కనబరుస్తున్నారు. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల పాత్ర వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేస్తున్న విక్రమ్–1 రాకెట్ అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. అలాంటి ప్రాజెక్టులో చింతలపాలెం యువకుడు కీలక బాధ్యతలు నిర్వహించడం సూర్యాపేట జిల్లాకు గర్వకారణంగా మారింది. సాధారణ కుటుంబంలో జన్మించిన లక్ష్మీనాథ్ తన ప్రతిభ, కృషి, పట్టుదలతో అంతరిక్ష రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. చిన్న గ్రామం నుంచి ప్రపంచ స్థాయి సాంకేతిక రంగంలో అడుగుపెట్టి దేశ అంతరిక్ష ప్రగతిలో భాగస్వామి కావడం ఆయన సాధించిన విజయానికి నిదర్శనంగా నిలిచింది. లక్ష్మీనాథ్ సాధించిన ఈ ఘనతపై చింతలపాలెం మండల ప్రజలు, విద్యావేత్తలు, యువత, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, సూర్యాపేట జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలి

నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారి పేర్లను నమోదు చేయడంతో పాటు అవసరమైన సవరణలను వెంటనే చేపట్టి తప్పులేని ఓటరు జాబితాను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దార్ వినోద్ కుమార్, నాయబ్ తహశీల్దార్ జాన్ మహ్మద్, వార్డు అధికారి పరశురాములు, సీనియర్ అసిస్టెంట్ అశోక్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలి



**చిలుకూరు, జూలై 19(విజన్ ఆంధ్ర):** చిలుకూరు మండలంలో వున్న రేషన్ లబ్ధిదారులు తమ రేషన్ కార్డులకు సంబంధించి ఈ–కేవైసీ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువు జూలై 31 లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సాగర్ల శివరావు తెలిపారు .రేషన్ కార్డులో నమోదైన ప్రతి సభ్యుడు తప్పనిసరిగా సమీపంలోని చౌకధరల దుకాణానికి వెళ్లి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా ఈ–కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఈ–కేవైసీ పూర్తి చేయని సభ్యులకు భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రేషన్ సేవల కొనసాగింపులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు,అనారోగ్యంతో బాధపడుతున్న వారు లేదా ఇతర కారణాల వల్ల చౌకధరల దుకాణానికి హాజరు కాలేని వారి వివరాలను సంబంధిత చౌకధరల దుకాణ డీలర్లకు ముందస్తుగా గుర్తించి వారి ఇంటి వద్దకే వెళ్లి ఈ కేవైసీ చేయాలని సూచించారు. మండలంలోని రేషన్ కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ సేవలను నిరంతరాయంగా పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చెరువులను నింపి రైతాంగానికి సాగునీరు అందించాలి

**భువనగిరి జూన్ 19(విజన్ ఆంధ్ర):**



బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ప్రాజెక్టు పరిధిలోని చెరువులను నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి, ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని అన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టులోని నీటిని పరిశీలన చేసిన అనంతరం ప్రాజెక్టు కట్టపైన ఉన్న గేట్ల దగ్గర నీటిని విడుదల చేయాలని " ధర్నా " కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం జహం గీర్ మాట్లాడుతూ జిల్లా అత్యంత కీలకంగా రైతాంగానికి ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రాజెక్టులో నిలువ ఉన్న 0.6 టీఎంసీల నీటిని వెంటనే విడుదల చేయడం వల్ల జిల్లా పరిధిలోని ఐదారు మండలాల్లోని చెరువులు నింపితే రైతాంగానికి ఈ వర్షా బావ పరిస్థితులలో సాగుకు ప్రధానంగా ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక చెరువులు, కుంటలు నింపడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి బోర్లలో, బావుల్లో కూడా నీళ్లు వస్తాయని దీనివల్ల సాగు, త్రాగు నీటి సమస్య కూడా పరిష్కారం అవుతుందని తెలియజేశారు. ప్రాజెక్టులో నీళ్లు ఉన్న వాటిని విడుదల చేసి రైతాంగానికి అందించడం స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, నీటి పారుదల శాఖ జిల్లా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండే బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలో, నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతోందని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులలో నార్లు పోసి నీళ్లు లేక ఎదురుచూస్తున్న రైతాంగానికి ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేసి అందించడంలో కూడా సవితి తల్లి ప్రేమ ప్రభుత్వము చూపిస్తుందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి నీటిని విడుదల చేయా లని లేకపోతే రైతులను, ప్రజలను సమీకరించి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని జహంగీర్ హెచ్చరిక చేశారుఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ , భువనగిరి మండల పార్టీ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, భువనగిరి పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, మండల కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య, కళ్లెం లక్ష్మి నరసయ్య, టౌన్ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, మండల పరిషత్ మాజీ కో- ఆప్షన్ యండి బాబు, బస్వాపురం మాజీ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, శాఖ సహాయ కార్యదర్శి రాసాల దేవేందర్, నమాత్ పల్లి శాఖకార్యదర్శి జిట్ట అంజిరెడ్డి, సీపీఎం సభ్యులు, రైతులు బండి శ్రీను, తెల్జూరి మాణిక్యం, గోదల వెంకట్ రెడ్డి, కోయగూరి రామచంద్ర, రాసాల బాలయ్య, కన్నమో యిన గంగరాజు, మాటూరి కృష్ణ, కొండ పాండు, గంగన్న బోయిన ఐల య్య, కూకుట్ల రమేష్, ఉడత బాలయ్య, రాసాల చిత్తారి, కడారి మల్లేశం, కొండ శివశంకర్, పసుల నందు, ఎర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసు నిందితుడు అరెస్టు, రిమాండ్ కు తరలింపు

**అడ్డగూడూరు, జులై 19 (విజన్ ఆంధ్ర):**

గత వారం రోజులుగా పోలీసుల నుండి తప్పించుకొని తిరుగుతున్న పోక్సో కేసు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి ఆదివారం విలేకరులకు తెలిపారు. వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బాలెంల చైతన్య ఓ మైనర్ బాలిక ఇంట్లోకి గోడ దూకి ప్రవేశించి అసభ్యకరంగా ప్రవర్తించడాని బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో ఈ నెల 10న అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో పోలీసులు పోక్సో కేసు కింద కేసు నమోదు చేశారు. పోలీసులు మైనర్ బాలిక యొక్క వాంగ్మూలం ఈనెల 13న రికార్డు చేసి కేసులోని సెక్షన్లను మారుస్తూ నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు పంపెలోగా అదే రోజు అర్ధరాత్రి నిందితుడు మైనర్ బాలికను హైదరాబాదులోని తన పిన్ని ఇంటి వద్ద నుండి తీసుకొని వెళ్లిపోవడంతో పోలీసులు మల్కాపేట్ పోలీస్ స్టేషన్లో కిడ్నాప్ కేసు నమోదు చేశారు. నిందితుడు బాలికను వారణాసి ఉత్తర ప్రదేశ్ తీసుకొని వెళ్లి అక్కడి నుండి హైదరాబాద్ కు తిరిగి వస్తుండగా సమాచారం మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.


## స్వర్ణ గిరిలో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

**భువనగిరి, జూన్ 19 (విజన్ ఆంధ్ర):**



కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహిం చడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాం తరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఏఎంసీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**పెన్ పహాడ్, జులై 19 ( విజన్ ఆంధ్ర):** పెన్ పహాడ్ మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్ లో నూతన వస్త్రాలంకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన 10వ వార్డు సభ్యులు నెమ్మాని సందీప్ చారి కుమార్తెల నూతన వస్త్రాలంకరణ వేడుక ఆదివారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు వ్యవసాయ మా ర్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆయన చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభా కాం క్షలు తెలిపారు.ఈ శుభకార్యంలో అన్నారం గ్రామ సర్పంచ్ ముతినేని శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నకిరేకంటి వెంకన్న (కేకే), విద్యా కమిటీ మాజీ చైర్మన్ వీరబోయినా సైదులు, రామదండు, జట్టంగి సోమయ్య, బాధే శ్రీనివాస్, దేవులపల్లి లక్ష్మీనారాయణ చారి, నెమ్మని సాంబయ్య పాల్గొన్నారు.అలాగే మున్సిపల్ కౌన్సిలర్ ఏలుగురి ఇందిరా వీరయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, రాపర్తి నాగరాజు, వెన్న ఉపేందర్, బొల్లెం వెంకన్న, షేక్ రహీం, నర్సింగ్ కిరణ్, పిల్లల నాగరాజు, రావుల రమేష్, నూకల మనోజ్, మైనార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ సోహెల్ తదితరులు పాల్గొని చిన్నారులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## నూతన గ్రామ శాఖ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఘన సన్మానం



**గుండాల, జులై 19 (విజన్ ఆంధ్ర):** గుండాల కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపేలా గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన కొడపర్తి భాస్కర్ ఉపాధ్యక్షులు నక్క శంకర్ ల ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినంద నలు తెలియజేస్తూ, గ్రామంలో కాంగ్రెస్ జెండాను మరింత ఎగురవేసే బాధ్యత ఇప్పుడు నూతన నాయకత్వంపై ఉందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఈరసరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, ప్రతి కార్యకర్త ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, కార్యకర్తలందరినీ కలుపుకొని గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం గుండాల కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ విజయానికి కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొడిచేటి వెంకన్న గుండాల మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య పిఏసిఎస్ డైరెక్టర్ దూదిగాని నాగరాజు చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిందం ప్రకాష్ గంగాపురం మాజీ సర్పంచ్ దార సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.3 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కుంభం

**బీబీనగర్, జులై 19 (విజన్ ఆంధ్ర)**



బ్రాహ్మణపల్లి గ్రామం నుండి యాపగాని తండా వరకు రూ.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలతో పాటు తండాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. తండాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ప్రజల మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించిన ఎమ్మెల్యే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఉద్యోగాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు ప్రజలు సమాధానం చెబుతారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళా సంక్షేమ పథకాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి తండా అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు గౌడ్ గడ్డం బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చందు నాయక్ ,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, పిఏసిఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి , బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పలాంచి శ్రీకాంత్, బీబీనగర్ పాలక వార్డు సభ్యులు,మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# బోనం ఎత్తిన 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత-జహంగీర్

**కోట మైసమ్మకు కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సమర్పణ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 19 విజన్ ఆంధ్ర



ఆషాఢ మాసం సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు భువనగిరిలో భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమయ్యాయి. పట్టణంలోని కోట మైసమ్మ గ్రామదేవత ఆలయంలో తొలిసారిగా కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో తొలి బోనాన్ని ఘనంగా సమర్పించారు. వర్షాకాలంలో కొత్త నీరు, వాతావరణ మార్పులతో ప్రబలే అంటువ్యాధులు, విషజ్వరాల నుంచి ప్రజలను కాపాడాలని అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత--జహంగీర్ బోనం ఎత్తి కోట మైసమ్మకు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు, తలంబ్రాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, భక్తుల జైజైధ్వానాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల, కౌన్సిలర్లు బెండస్వరూపా - లాల్ రాజ్, జాలిగం విగ్నేష్,కుమ్మర్ల పెద్ద తాడూరి బాలమల్లయ్య, తాడూరి కిష్టయ్య, తాడూరి నరసింహ, బండారు రవివర్ధన్ కాల్య నాగరాజు, మాటూరి ఆంజనేయులు, గాయపాక స్వామి, గుడ్డెంకి లక్ష్మి నరసయ్య, గోపి బాబు, బర్రె క్రాంతి,ఎడ్ల భరత్పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు సామాజిక సేవకులు..

సూర్యాపేట, జూలై 19 (విజన్ ఆంధ్ర):




ఆర్యవైశ్యులు సామాజిక సేవకులని,ప్రతి గ్రామంలో బడిలోనూ గుడిలోనూ జరిగే సేవా కార్యక్రమాలలో తప్పనిసరిగా ఆర్యవైశ్యుల పాత్ర ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ప్రమాణస్వీకారం రవి మహల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరవాది లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో గెలుపొందినటువంటి అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు వారి నాయకత్వంలో నూతన కమిటీ ఏర్పాటు చేసుకొని తాము మేనిఫ్యెస్టో లో చెప్పిన హామిలు అమలు చేసే విధంగా వివిధ కమిటీ లువేయడం హర్షణీయమని అన్నారు. ఆర్యవైశ్యులు ఐకమత్యం తో కలిసిమెలిసి పనిచేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల విద్య, ఆరోగ్యం సంరక్షణ కోసం జిల్లాలో ఫ్యామిలి హెల్త్ కార్డులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు చేత జిల్లా అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి వుప్పల శ్రవణ్ కుమార్ తో పాటు ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, యువజన సంఘం , మహిళా సంఘం అధ్యక్షులు కార్యదర్శు లు కోశాధికారులు, మీడియా కమిటీ విద్యారంగం కమిటీ అడ్వకేట్స్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాయపూడి భవాని, ఇరుకుళ్ల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, క్రమశిక్షణ సంఘం సంఘం చైర్మన్ బండారు రాజా , ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలామహదేవ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల ఆనంద్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, కక్కిరేణి చంద్రశేఖర్, కర్నాటి కిషన్, మాశెట్టి అనంత రాములు, తోట శ్యాం ప్రసాద్ , రాచర్ల కమలాకర్, రాచకొండ శ్రీనివాస్, ఈగ దయాకర్ గుప్తా , చల్లా లక్ష్మి ప్రసాద్, మిట్టపల్లి రమేష్, వుప్పల సత్యనారాయణ, బొమ్మిడి అశోక్, వ్యాపారులు, పలువురు మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుని సన్మానించిన గ్రామ సర్పంచ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 19 విజన్ ఆంధ్ర



ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల చేనేత సహకార సంఘం భవనంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు పొడుగు వెంకటేశం ని ,పాలకవర్గ సభ్యులను గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ ,పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘం అభివృద్ధికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ ని పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తాని చేనేత సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ ని మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ ని మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ ని ఏలే నిర్మల ని గుర్రం మల్లేషం ని , ఏలూరి చంద్రకళ ని శాలువతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేష్ , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురు షోత్తం , డైరెక్టర్లు గుర్రం మల్లేషం , వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

రామన్నపేట, జూలై 19:(విజన్ ఆంధ్ర )




కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక,కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సీఐటీయూ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సదస్సులో ముఖ్య అతిథులుగా వారుపాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ, 4 లేబర్ కోడ్ల ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, వ్యవసాయానికి అవసరమైన మద్దతు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనివారు అన్నారు .నిత్యావసర వస్తువుల ధరలు,గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించడం లేదని వీబీజీరామ్ గా పేరు మార్చి నిర్వీర్యం చేస్తుందని,కూలీ రేట్లు పెంచడం వంటి డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం, నిరుద్యోగాన్ని పెంచే విధానాలు అమలు చేయడం, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను నిర్లక్ష్యం చేయడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని, కల్లూరి మల్లేశం, జల్లెలపెంటయ్య విమర్శించార .ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు, సహాయ కార్యదర్శి నకిరకంటి రాము, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి గన్నెబోయిన విజయభాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడి ముకుంద,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు,ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ జిల్లా నాయకులు అప్పం సురేందర్, పల్లె సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వంగాల మారయ్య, నాయకులు ఆవనగంటి నగేష్, నాగటి లక్ష్మణ్,చెన్ను స్వామి,ఉంద్రాతి నర్సింహా,ఆవనగంటి రవి పాల్గొన్నారు.

# తాజ్ పూర్ సర్పంచ్ కు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు

భువనగిరి, జూన్ 19 (విజన్ ఆంధ్ర):



హైదరాబాద్ రవీంద్ర భారతి కళావేదిక లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ వారు సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ వారి ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ద్వారా చేస్తున్నటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి 'లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ ' అవార్డు ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు పృథ్వి రాజ్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మీ లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి అవార్డు లు మాకు భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తొడ్పాటు అందిస్తాయని ఎల్లవేళలా మాకు వెన్నంటి ఉండి నడిపిస్తున్న గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా, పట్నం కమలా మనోహర్ మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 19 విజన్ ఆంధ్ర



మండల కేంద్రంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ కీర్తిశేషులు పల్లెర్ల ప్రకాష్ జ్ఞాపకార్థం ఆయన మిత్రబృందం ఆదివారం గ్రంథాలయానికి 5000 రూపాయల విలువైన పుస్తకాలు అందజేశారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ గా పల్లెర్ల ప్రకాష్ నాడు గ్రంథాలయ అభివృద్ధికి అందించిన విశేష సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయం నూతన అధ్యక్షులు ఆదిమూలం సోమేష్ మాట్లాడుతూ... గ్రంథాలయ అభివృద్ధికి గ్రామంలోని విద్యావంతులు, మేధావులు సహకారం అందించాలని కోరారు. పుస్తకాలు అందజేసిన దాతలు మోట శ్రీనివాస్, మారగోని ఉపేందర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తొమ్మిదో వార్డు సభ్యులు కౌడె కృష్ణ మౌనిక, ఎమ్మె వెంకటేష్, మారగోని విష్ణు, మైసోల్ల మచ్చగిరి, గొల్ల కిరణ్, జెరిపోతుల సురేష్, దయ్యాల వీరస్వామి, బత్తిని వరుణ్, బత్తని శేఖర్, మైసోల్ల నరేష్, గర్దాసు మనోహర్, మునుకుంట్ల సందీప్, కీర్తి సంజు, అంతటి వినయ్ కుమార్, దయ్యాల సురేష్, మైసోల్ల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

రామన్నపేట, జులై 19 (విజన్ ఆంధ్ర )



రామన్నపేట మండలంలోనిజనంపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వనం శ్రీనివాస్, స్కిల్ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సంగిశెట్టి సుదర్శన్ లను, అదివారం నకిరేకల్ లోప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో సంఘాల పాత్ర ఎంతో కీలకమని,ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకత్వం సభ్యులందరినీ కలుపుకొని సంఘ అభివృద్ధికి కృషి చేయాలని,ఆయన ఆకాంక్షించారు. పద్మశాలీ సోదరుల సంక్షేమానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, నూతన అధ్యక్షులకు వారి బాధ్యతల్లో అన్ని విధాలా విజయాలు చేకూరాలని, ఎమ్మెల్యే వేముల వీరేశం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ అంజీ రెడ్డి, చేనేత సంఘం సభ్యులు శాంగిశెట్టి రమేష్, శాంగిశెట్టి నర్సింహా, శాంగిశెట్టి గోవర్దన్,శాంగిశెట్టి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ కు ఘనంగా సన్మానం

బీబీనగర్, జులై 19 (విజన్ ఆంధ్ర)



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడల మధు గౌడ్ బీబీనగర్ మండల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీపాద భరత్ కుమార్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆఫీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం మెమొంటో జరిగింది. ఈ సందర్భంగా భారత్ మాట్లాడుతూ యూత్ కు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ కాంగ్రెస్ పార్టీ కి సేవ ఫలితమే అన్నకు దక్కిన గౌరవం అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఎవరిని మర్చిపోదని గుర్తు చేస్తూ మరొక్కసారి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ను ప్రారంభించనున్ననకిరేకల్ ఎమ్మెల్యే

రామన్నపేట, జులై 19(విజన్ ఆంధ్ర )



నేడు మండలంలోనిసిరిపురం గ్రామంలో ఐఐసిటి వారు నిర్మించిన మురుగునీటిని శుద్ధి చేసే ప్లాంటును ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా ఉదయం 8:30 ని:లకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ అదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమనికి సిరిపురం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలంలో వివిధ గ్రామల సర్పంచులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పున్న జగన్ మోహన్ తెలిపారు.

## పెన్షనర్ల జన్మదిన వేడుకలు నిర్వహించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం

నడిగూడెం, జులై 19 (విజన్ ఆంధ్ర):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండోజు రామయ్యతో పాటు ఫ్యామిలీ పెన్షనర్ షేక్ ఖాసింబీ జన్మదిన వేడుకలను వారి నివాసాల్లో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నడిగూడెం మండలానికి చెందిన పెన్షనర్లందరూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జులై నెలలో ఇప్పటివరకు 24 మంది పెన్షనర్ల జన్మదినాలను సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషమని తెలిపారు. అలాగే ఈ నెల 17వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకంలోని లోటుపాట్లను సవరించి, మరింత సమగ్రంగా, సమర్థవంతంగా అమలు చేసి విశ్రాంత ఉద్యోగులందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు అలుగుబెల్లి అప్పారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ దున్న అంజయ్య, సీనియర్ పెన్షనర్, రిటైర్డ్ మండల విద్యాధికారి టి. రంగారెడ్డి, పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ యారక్కల సుధాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

బీబీనగర్, జూలై 19 (విజన్ ఆంధ్ర):



పడమటి సోమారం లింగబసవేశ్వర స్వామి దేవాలయ లో ప్రత్యేక పూజలు నిర్వహించి బీబీనగర్ మండల్ మాజీ ఎంపీపీ యారక్కల సుధాకర్ గౌడ్ పుట్టినరోజు బిఆర్ఎస్ మండల్ పార్టీ మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్ , మరియు మైనార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ యాకరి స్వామి. సిలివేరు భాను ప్రసాద్, మెరుగు అంజయ్య గౌడ్ , పరంకుశం, మండల నాయకులు ఆయనకు సన్మానించి శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

బీబీనగర్, జూలై 19 (విజన్ ఆంధ్ర)



మండల కేంద్రంలోని గ్రామదేవత పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం నూతన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ శ్రీకారం చుట్టారు. కొంతకాలంగా ఆలయానికి సరైన దారి లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్, వెంటనే స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం గ్రామ పెద్దలతో కలిసి స్థానిక రైతులతో చర్చలు జరిపారు. సర్పంచ్ విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన రైతులు, ఆలయ భక్తుల రాకపోకల కోసం తమ భూమిలో నుండి 6 ఫీట్ల దారిని స్వచ్ఛందంగా ఇచ్చేందుకుఅంగీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులు చూపిన చొరవ అభినందనీయమని, భక్తుల సౌకర్యం కోసం భూమిని ఇచ్చిన రైతులకు మరియు సహకరించిన గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మండల ప్రెస్ క్లబ్‌కు ఏకగ్రీవ కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా ఎస్.ఎన్. మూర్తి

నడిగూడెం, జూలై 19 (విజన్ ఆంధ్ర):



మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని కొలు కోటయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఏకగ్రీ వం గా ఎ న్ను కున్నారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఎస్.ఎన్. మూర్తి, ఉపాధ్యక్షులుగా బుచ్చయ్య, లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కే. ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా ఏనుగుల వంశీ, రమేష్, కోశాధికారిగా మహమ్మద్ రఫీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టుల సంఘం నాయకులు అఫ్జల్, వీరాంజనేయులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జర్నలిస్టులు రాంబాబు, గోపి, శ్రీనివాస్, రఫీ, జహీర్, షాకీర్, వెంకటాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తాను మూడు దశాబ్దాలుగా పత్రికా రంగంలో పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేశానన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండలంలోని పాత్రికేయులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, అందరినీ కలుపుకొని సంఘ బలోపేతం, జర్నలిస్టుల సంక్షేమంకోసం సమిష్టిగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా కొల్లూరు నవీన్ నియామకం

సంస్థాన్ నారాయణపురం, జులై 19 విజన్ ఆంధ్ర:



హైదరాబాద్‌లోని బీసీ సంఘం రాష్ట్ర కార్యాలయంలో, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ చేతుల మీదుగా బీసీ విద్యార్థి సంఘం సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షుడిగా కొల్లూరు నవీన్‌కు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సంఘాన్ని మండల స్థాయిలో మరింత బలోపేతం చేసేలా పనిచేయాలని సూచించారు. ఈ నియామకానికి సహకరించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ కి కొల్లూరు నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బీసీ విద్యార్థుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం ఐటి రాష్ట్ర కన్వీనర్ అనబోయిన సూర్య తేజ, ర్యకర్తలు పాల్గొని కొల్లూరు నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

తిరుమలగిరి, జూలై 19 (విజన్ ఆంధ్ర)

తిరుమలగిరి మండలం కేంద్రంలో విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండల కేంద్రం తొండ గ్రామానికి చెందిన రైతు ఇటికాల లక్ష్మణ్ అనే వ్యక్తికి ఉండబడిన పాడి గేదె మేస్తుండగా ట్రాన్స్ ఫార్మర్ ను రాకడంతో విద్యుత్ షాక్ తగిలి గేదె అక్కడికి అక్కడికే మృతి చెందింది. ఈ గేదె విలువ సుమారు 70,000 రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## మనిషికి నడక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

సూర్యాపేట, జూలై 19 (విజన్ ఆంధ్ర):



మనిషి నడక అలవాటు చేసుకోవడంతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపిస్ట్, చందన నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కుమార్ చౌదరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 36వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ కారు సర్వీస్ సెంటర్ నిర్వాహకులు, మార్నింగ్ వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ గౌరవ అధ్యక్షులు దారపునేని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య సూత్రాలు మనిషి నడక పై ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ కనీసం 30 నుంచి 45 నిమిషాల పాటు నడవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి సమస్యలను చాలా వరకు నివారించవచ్చన్నారు. నడక వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడి కండరాలు, కీళ్ల పనితీరు బలోపేతం అవుతాయని తెలిపారు. అలాగే మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి నడక ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మారుతున్న జీవనశైలిలో వ్యాయామానికి ప్రాధాన్యత తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో నడకను తప్పనిసరిగా భాగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ అధ్యక్షుడు మంకెన వీరారెడ్డి, కార్యదర్శి సలిగంటి నాగన్న, నేమ్మాది వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి వెంకటరెడ్డి, జిగురు సోమయ్య, సలిగంటి నాగయ్య, వీరారెడ్డి, అంకటి వెంకన్న, రావుల రాంబాబు, రాజశేఖర్, వల్లెం శేఖర్, కృష్ణారావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, రామయ్య, వెంకన్న, నరసయ్య, నాగేందర్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషివల్లే బ్రిటీష్ సేఫ్టీ కౌన్సిల్ 5-స్టార్ రేటింగ్ అవార్డు

### హర్షం వ్యక్తం చేసిన యూనిట్ హెడ్, పరిశ్రమ సిబ్బంది

మేళ్ళ చెరువు, జూలై 19 (విజన్ ఆంధ్ర ):



మేళ్ళ చెరువు మండల కేంద్రము లో ఉన్న మహా సిమెంట్ పరిశ్రమకు ప్రతిష్టాత్మక బ్రిటీష్ సేఫ్టీ కౌన్సిల్ (బి.యస్.ఈ) .5 స్టార్ రేటింగ్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా మేళ్ళ చెరువు యూనిట్ హెడ్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మా సంస్థకు బ్రిటీష్ సేఫ్టీ కౌన్సిల్ ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు లభించిందని తెలియజేయడానికి ఎంతో సంతోషంగా ఉందని , ప్లాంట్ కార్యకలాపాలలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణం , శ్రేయస్సు పట్ల మా అసాధారణ నిబద్ధత శ్రేష్ఠతను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారని, ఈ గౌరవప్రదమైన గుర్తింపు మా ఉద్యోగుల, ప్లాంట్ చుట్టుపక్కల ఉన్న సంఘాల శ్రేయస్సును నిర్ధారించడంలో మేము చూపిన స్థిరమైన అంకితభావానికి నిదర్శనమని, ఇది కార్యాచరణ శ్రేష్ఠత వైపు మా ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయని , మనందరి సమిష్టి కృషి, అవిశ్రాంత కృషి , మనం కలిసి నిర్మించుకున్న బలమైన భద్రతా సంస్కృతికి ఫలితంగా ఈ అవార్డు లభించిందని,అచంచలమైన మద్దతును అందించిన లిటాప్ మేనేజ్‌మెంట్ ముఖ్యంగా మేనేజింగ్ డైరెక్టర్స్(టెక్నికల్ , ఆపరేషన్ ) కి ఈ ఘనత సాధ్యమైందని,ఈ ఘనత సాధించిన సందర్భంగా పరిశ్రమ లో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మల్లేపల్లి తిరపయ్యకు ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి నివాళులు

పెన్ పహాడ్, జులై 19 (విజన్ ఆంధ్ర):



మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లేపల్లి తిరపయ్య వృద్ధాప్యంతో మృతి చెందగా, ఆదివారం నిర్వహించిన ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు తిరపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీనియర్ నాయకులు మల్లెపల్లి తిరపయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులైన మల్లెపల్లి వీరభద్రం, మల్లెపల్లి మధులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధూపహాడ్ సర్పంచ్ నన్నే పంగు కమలమ్మ సైదులు, ఉప సర్పంచ్ ఆర్తి నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు, మాజీ జెడ్పీటీసీ పిన్నమనేని కోటేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మల్లెపల్లి కరుణాకర్, వైస్ చైర్మన్ దొంగరి సోమేశ్వరరావు, నాయకులు దొంగరి వెంకన్న, బిట్టు వీరయ్య, పెద్ద పోలు సునీల్, వేమానందం వీరబాబు, దొంగరి మురళి, మాతంగి ప్రేమ్ కుమార్, పబ్బతి నరేష్, గ్రామ శాఖ ప్రతినిధులు మేకల మధుసూదన్, బిట్టు చిన్న భాస్కర్, గుగ్గిళ్ళ శాంసన్ పాల్గొన్నారు.

## వరుణదేవుడి కోసం కప్పతల్లి ఆట గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

ఆత్మకూర్(ఎం), జులై 19 (విజన్ ఆంధ్ర):



నెల 18 రోజులు కావస్తున్నప్పటికీ వర్షాలు ముఖం చాటేస్తున్నాయి రోహిణి కార్తె నుంచి ఆరుద్ర కార్తె వరకు ఆశించిన వర్షాలు పడకపోవడం తో చిరుజల్లులైన కురవకపోవడంతో లింగరాజుపల్లి గ్రామంలో ఆత్మకూర్ మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మరియు ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామం లో సాంప్రదాయ ఆట కప్పతల్లి ఆట ఆడుతూ గ్రామ బొడ్రాయికి గ్రామ దేవతలకు బిందెలతో మహిళలు నీరు నింపి వానమ్మా వానమ్మా ఒక్కసారి వచ్చిపోవా అంటూ వరుణ దేవుడిని ఆటపాటలతో ఊరు తిరుగుతూ కట్టేకు కొండ్రు కప్ప వేపాకులపై ఉంచి పసుపు కుంకుమ వేసి ఇంటిఇంటికి తిప్పుతూ బిందెల నుండి బాయి దగ్గర నీళ్లు తెచ్చి పోస్తున్నారు ఇలా చేయడం ద్వారా వర్షం వస్తుందని వారు భావిస్తున్నారు ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు మహిళలు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రూ. 9 లక్షలు నగదు చోరీ

నార్కట్ పల్లి, జులై 19(విజన్ ఆంధ్ర ):



జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్ లో ప్రయాణం చేస్తూ టిఫిన్ కోసం హోటల్లో వద్ద ఆగిన ప్రయాణికుడు నుండి 9 లక్షల నగదు ను అపహరించుకుపోయిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కెట్‌పల్లి మండల పరిధిలోని జాతీయ రహదారి పై పూజిత హోటల్ సమీపంలో ఆదివారం ఉదయం ఖమ్మంలో వరంగల్ ఎక్స్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్సులో ఆరె రవీందర్ రెడ్డి (47), బామ్మర్ది కొండూరు సంతోష్ రెడ్డి తో కలిసి హైదరాబాదుకు బయలుదేరారు. మార్గమధ్యమంలో టిఫిన్ కోసం జాతీయ రహదారిపై నార్కెట్పల్లి మండల కేంద్రానికి సమీపాన గల పూజిత హోటల్లో ఆగి టిఫిన్ చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తిఅతని వద్దకు వచ్చిటూర్ బ్యాగుతో పాటు అందులో ఉన్న రూ.9 లక్షల నగదును గుంజుకుని అక్కడే సిద్ధంగా ఉన్న కారులో ఎక్కి పరారయ్యాడని, ఆ కారులో డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు తో హైదరాబాద్ వైపు వేగంగా వెళ్లినట్లు తెలిపారు. బాధితుడు ఆరే రవీందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారుడు ఖమ్మం జిల్లా నాయుడుపేట గ్రామానికి చెందిన ఆరె రవీందర్ రెడ్డి (47), మోటార్ మెకానిక్ గా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ ఘటనపై నార్కెట్‌పల్లి సీఐ సురేష్ పర్యవేక్షణ లో నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టినట్లు,సంఘటన స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు నార్కెట్‌పల్లి పోలీసులను సంప్రదించాలని నార్కెట్పల్లి ఎస్సై పి.విష్ణుమూర్తి తెలిపారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ 3వ జిల్లా మహాసభలు

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై యువత తిరుగుబాటు

### ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

చిలుకూరు, జూలై 19 (విజన్ ఆంధ్ర )




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై యువత తిరుగుబాటు తప్పదని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర అన్నారు. ఆదివారం ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా 3వ మహాసభలు చిలుకూరు మండల కేంద్రం లో కస్తూరి అప్పారావు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు జెండాను ఎగురవేసి మహాసభను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ధర్మేంద్ర మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ లక్షలాది ఉద్యోగ అవకాశాలను కాలరాస్తూ మరోవైపు కాంట్రాక్టీకరణ ఔట్‌సోర్సింగ్, గిగ్ ఎకానమీ పేరుతో శాశ్వత ఉద్యోగాలనే అంతం చేసే కుట్ర జరుగుతోందన్నారు. చదివిన యువత ఉద్యోగాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే పాలకులు మాత్రం ప్రచారాలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు.నిరుద్యోగం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రభుత్వ విద్యా-వైద్య రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక హక్కుల హరణ వంటి సమస్యలపై కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లాలో పరిశ్రమల కొరత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం యువత వలసలు, రైతు కుటుంబాల ఆర్థిక సంక్షోభం, ప్రభుత్వ కళాశాలలు-హాస్టళ్లలో మౌలిక వసతుల లేమి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, పెరుగుతున్న ప్రైవేట్ విద్యా--వైద్య దోపిడీ యువత జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నాయన్నారు. యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తా మని హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ప్రజలను అప్పుల్లోకి, నిరాశలోకి నెట్టివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఉద్యోగం అడిగితే నిర్బంధం, హక్కులు అడిగితే కేసులు, ప్రశ్నిస్తే అరెస్టులు అనే నిరంకుశ ధోరణిని వారు తీవ్రంగా ఖండించారు. యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్ట (యాదాద్రి భువనగిరి జిల్లా)లో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉద్యమాలకు కొత్త దిశా నిర్దేశం ఏ ఐవైఎఫ్ ప్రకటిస్థామన్నారు పాలకులు ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు ఏఐవైఎఫ్పోరాటాలు ఆగవని, యువత గళం వినిపిస్తే పాలకులు మెడలు వంచక తప్పదని ఇదే సూర్యాపేట జిల్లా మహాసభల సందేశమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సూ ర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ళ ధనుంజయ నాయుడు, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చేపూరి కొండల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడెల్లి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగరాజు, సైదులు, వీరన్న, శ్రీను,బద్ధం కృష్ణా రెడ్డి, షేక్ సాహెబ్ అలీ, మండవ వెంకటేశ్వర్లు, ఎం. లటీఫ్, గుండు వెంకటేశ్వర్లు, బత్తిని హనుమంత రావు, పిల్లుట్ల కనకయ్య, రేమిడల రాజు, చిలువేరు ఆంజనేయులు, పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి 25 లక్షలు ఆర్థిక సాయం

చిలుకూరు, జూలై 19 ( విజన్ ఆంధ్ర )



హైదరాబాద్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురైమృతి చెందిన చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన గుండె పంగు వెంకటనారాయణ మృతి చెందడం జరిగింది. కుటుంబాన్ని పోషించాల్సిన వెంకటనారాయణ చనిపోవడంతో కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న అతని స్నేహితులు అందరూ కలిసి 25 లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసిమానవత్వాన్ని చాటుకున్నారు.ఆర్థికసహాయంచేసిన వెంకట నారాయణ మిత్రులందరికీ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీమంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

తిరుమలగిరి జులై 19 (విజన్ ఆంధ్ర)



తిరుమలగిరి పట్టణ కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఘు నందన్ రెడ్డి, మండల అధ్యక్షులు బారి కేక్ కట్ చేసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు నందన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో 14 ఏళ్ల పాటు కేసీఆర్‌కు వెన్నంటి నిలిచి ఉద్యమ విజయానికి కీలక పాత్ర పోషించిన నాయకుడు జగదీష్ రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి, ముఖ్యంగా ప్రగతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి గత పదేళ్లలో జరిగిందని, ప్రజలకు స్వచ్ఛమైన కృష్ణా తాగునీరు, మెడికల్ కళాశాల, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, నూతన జిల్లా కలెక్టరేట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చి రూపురేఖలను మార్చిన ఘనత జగదీష్ రెడ్డిదేనని కొనియాడారు.

## బాలిక చదువుకు అండగా నిలిచిన ఎస్సై వెంకట్ రెడ్డి

**తిరుమలగిరి, 19 జూలై (విజన్ ఆంధ్ర)**



తిరుమలగిరి మండలం స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి మరో బాలికకు తండ్రి, తల్లి తానై అండగా ఉండి హాస్టల్ లో చేర్పించి చదువుకు కావలసిన సామాగ్రి అందజేసి మరో మారు మానవ దృక్పథం నీ చాటుకున్నాడు. ఆదివారంఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రం మామిడాల గ్రామానికి చెందిన కావ్య కు మిర్యాలగూడ రాంనగర్ కు చెందిన నాగరాజు కు 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది.వీరికి 17 సంవత్సరాలు సహస్ర కూతురు ఉంది. వారి తండ్రి వృత్తిరీత్యా కటింగ్ చేసేవాడు సాగుతున్న కాలంలోనే భార్యాభర్తల మధ్య ఘర్షణ జరగడంతో 2024 సంవత్సరంలో కావ్య తన కూతురిని భర్తను వదిలేసి తన తల్లి గారైన మామిడాల గ్రామానికి రావడం జరిగింది.గత వారం రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్లో భర్త పై ఫిర్యాదు చేయడంతో ఎస్సై వెంకట్ రెడ్డి వెంటనే స్పందించి మిర్యాలగూడకు కానిస్టేబుల్ నూ పంపించి భర్తను, కూతుర్ని పిలిపించి ఇరువురిని కూర్చోబెట్టి కౌన్సిలింగ్ ఇచ్చి నచ్చ చెప్పారు. కూతుర్ని తల్లితో వారం రోజులపాటు ఉండమని ఎస్సై చెప్పి పంపించాడు. దీంతో ఆ కూతురు తల్లితో వెళ్లిన వారం రోజుల తర్వాత పోలీస్ స్టేషన్ కు తల్లితో కూతురు వచ్చింది. సహస్ర ఎస్సైతో ఆప్యాయంగా మాట్లాడుతూ. నా తల్లితో తండ్రి దగ్గర ఉండలేను ఇద్దరి మధ్య నేను మానసికంగా ఇబ్బంది పడుతున్నాను, 2024 లోనే 10వ తరగతి పూర్తి చేశాను అని ఎస్ఐ వెంకట్ రెడ్డి కి చెప్పడంతో బాలిక భవిష్యత్తు ఆగం కాకూడదనే ఉద్దేశంతో వెంటనే తిరుమలగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆ బాలికను చేర్పించి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూని ఫామ్ ఆమెకు కావలసిన నిత్యవసర వస్తువులను అందించి ఆ బాలికకు తల్లి, తండ్రి లాగా అన్ని తానే అండగా నిలిచాడు. దీంతో ఎస్సై వెంకట రెడ్డిని మండల కేంద్రంలోని పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.

## అంత్యక్రియల వేతనాలపై ఏకగ్రీవ తీర్మానం

**చండూరు,జూలై 19 (విజన్ ఆంధ్ర)**



చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలకు సంబంధించిన వివిధ వృత్తుల వారికి చెల్లించాల్సిన వేతనాలపై ఆదివారం మున్సి పాలిటీ మార్కెట్ యార్డ్ నందు సమావేశం నిర్వహించారు. పట్టణంలోని అన్ని కుల సంఘాల పెద్దమనుషుల సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలను మున్సిపాలిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.స్వర్గపురి వాహనం.. పట్టణంలోని ప్రముఖుల నుండి వారం రోజుల్లో చందాలు సేకరించి నూతన స్వర్గపురి వాహనాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

**వివిధ వృత్తుల వారికి నిర్ణయించిన వేతనాలు..**

బేదరి వారు కట్టెలు,డీజిల్, టైర్లు,పాడేకట్టెలు,కాష్టం కార్యక్రమాలన్నిటికీ కలిపి రు.10వేలు కట్టెలు,డీజిల్ లేకుండా కేవలం పాడేకట్టలు, కాష్టం పనికి రూ.5వేలు, మృతుని శరీరంపై ఉన్న ఏ వస్తువులకు వారికి సంబంధం ఉండదు,అవి కుటుంబ సభ్యులకే చెందుతాయి.కుమ్మరి వారు చావు రోజు కుండ,అటిక,గురిగికి రూ.1,000,దశ దినం రోజు పిందార లేకపోతే రు.1,000, పిందార ఉంటే రు.1,500,నాయి బ్రాహ్మణులకు మొత్తంగా1,116, అదనపు గుండు ఒకదానికి రు.200,10 మంది కన్నా ఎక్కువ ఉంటే ఒక గుండుకు రు.100.డబ్బులు కొట్టేవారు,మాదిగ ఒక డబ్బుకు రు.1,000.కాటుక పాపలకు రు.2వేలు.గంగిరెద్దుల వారికి రు.2వేలు.బ్రాహ్మణ పురోహితులకు వాగు కార్యక్రమాలకు రు.2వేలు,ఇంట్లో నిర్వహించే కార్యక్రమాలకు రు.2వేలు.రజకులు/ చాకలివారికి చావు రోజు రూ.2వేలు,మూడు రోజుల కార్యక్రమానికి రూ.2వేలు,దినాలకు రు.2వేలు,పిందారకు రూ.1,000.బ్యాండ్ మేళంవారికి 5గురు సభ్యులు ఉంటే రు.3వేలు.కొజ్జా వారికి రు.2వేలు ఇతర కార్యక్రమాలతో సహ అన్ని కలిపి.గోరి నిర్మాణం..గోరి కట్టే పనిని ఉప్పరి వారిని మాత్రమే చేయాలని నిర్ణయించారు.ఈ నిర్ణయాలన్నీ అన్ని కుల సంఘాల సంయుక్త అంగీకారంతో తీసుకున్నవని, ఇకపై పట్టణ పరిధిలో అందరూ వీటిని తప్పనిసరిగా పాటించాలని చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు.ఈ సమావేశంలో పట్టణంలోని వివిధ కులాల పెద్దలు, ముఖ్యులు,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నాగన్న సంతాప సభను జయప్రదం చేయాలి

**నూతనకల్, జూలై 19 (విజన్ ఆంధ్ర):**



ఈనెల 20న మండల కేంద్రంలో 25న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు లు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులుగా, అరుణోదయ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా,అరుణోదయ వ్యవస్థాపకులు కవి గాయకులు రచయిత కళాకారుడు తన ఇంటి పేరుని అరుణోదయగా మార్చుకొని గత 50 సంవత్సరాల కాలం నుండి రైతు కూలీలు, కార్మికులు,పీడిత ప్రజలు, అన్ని వర్గాల ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తన ఆటపాటలతో ప్రజలను మేల్కొలిపి ఎంతో మందిని పోరాటాల వైపు నడిపించి ఈ దేశంలో దోపిడి పీడనలు, అసమానతలు లేని మనిషిని మనిషి దోచుకునేసమాజం లేని రాజ్యం రావాలనిసమసమాజ స్థాపనే ధ్యేయంగా నిత్యనిర్బంధాలను రాజ్య హింసను ఎదురుకొని పేద ప్రజల కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన చివరి శ్వాస వరకు తన ఆట పాటలతో పోరాటాలలో పాలుపంచుకొని వందలాది కార్యకర్తలను పోరాటాల వైపు నడిపించిన నిజమైన కమ్యూనిస్టుగా,నీతిగా నిజాయితీగా నిలిచిన ఆదర్శమూర్తి కామ్రేడ్ అరుణోదయ నాగన్న అని ఆయన బాటలో మనమందరం నడవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎస్ వి కె లో ఈనెల 25న ఉదయం 10 గంటలకు,మండల కేంద్రంలో అరుణోదయ ఆధ్వర్యంలో 20న జరిపే నాగన్న సంతాప సభలో రైతులు ,కూలీలు,కవులు, కళకారులు, రచయితలు, మేధావులు, అభ్యుదయ వాదులు,యువకులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, ఏఐకెఎంఎస్ నాయకులు దగ్గుల మల్లయ్య, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్,గడ్డం శ్రీను, కేశబోయిన మల్లయ్య,బత్తుల వీరన్న,పంతం శ్రీను,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బద్దుల మురళి యాదవ్

**సంస్థాన్ నారాయణపురం జూలై 19 విజన్ ఆంధ్ర:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి అధ్యక్షతన గ్రామ నూతన గ్రామ శాఖ అధ్యక్షులు, కార్య వర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ళ లింగస్వామి, గుండమల్ల మల్లేష్,ప్రధాన కార్యదర్శి చిలువేరు రమేష్, సహాయ కార్యదర్శులు ఉప్పరిగోని చిన్న యాద య్య, రేవనపల్లి గోపాల్,వనమోని వెంకటేశం, కోశాధికారి రాసమల్ల సంపత్ కుమార్,ప్రచార కార్యదర్శి కర్నాటి నవీన్,ఆర్గనైజింగ్ డైరెక్టర్లు గుత్తా శేఖర్ రెడ్డి, బోయిని యాదయ్య, కార్యవర్గ సభ్యులు ఎండి హర్షద్, సేనావత్ లక్ష్మణ్, కొంశెట్టి ప్రవీణ్, గార్లపాటి వెంకటేశం గుప్తా, పెద్దగోని వెంకటయ్య,ఎండి అబ్దుల్, బాకారం గణేష్ సాగర్, వలిగొండ మాధవులు లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైనటువంటి నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిని కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సం స్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహా, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల క్రిష్ణ,పద్మశాలి సహకార సంఘం చైర్మన్ చిలుకూరి శ్రీనివాస్ నేత, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి నయీం షరీఫ్, కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, వార్డు సభ్యులు ఎండి అలీమా యూసఫ్ ఖాన్, నీళ్ల అనిత శంకర్, చిలువేరు రమాదేవి శంకర్, బలుగూరి శివసాగర్, పట్నం బాలకృష్ణ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు ఉప్పరగొని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు రాచకొండ రమేష్ బాబు, భూపని బలరాం, రత్తిపల్లి యాదయ్య, కడారి శంకరయ్య యాదవ్, జక్కలి యాదయ్య యాదవ్, బోయ శంకరయ్య,గునిగంటి రాజు గౌడ్, మరగోని శంకర్ గౌడ్,చిలువేరు శ్రీను పాల్గొన్నారు.

## ప్రతి ఫోటో ఓ మధుర జ్ఞాపకం..

**సూర్యాపేట, జూలై 19 (విజన్ ఆంధ్ర)**



ప్రతి మనిషి జీవితంలో ఫోటో ఒక మధుర అనుభూతి, జీవితాంతం నిలిచి పోయే అపురూపమైన జ్ఞాపకమని ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని విద్యానగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన దేవ ఫోటో స్టూడియోను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, జీవితంలోని ఆనంద క్షణాలను శాశ్వతంగా భద్రపరిచే గొప్ప కళ అని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. నూతనంగా ప్రారంభమైన దేవ ఫోటో స్టూడియో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాలు, పట్టణ అధ్యక్షుడు కొక్కుల శేఖర్, కోశాధికారి రాపర్తి మహేష్, నజీర్ (మిక్సింగ్), రవి, సందీప్, నందు, మధు, శేఖర్, మహేష్, సైదులు, బంటి, ప్రభంజన్, నిర్వాకులు తండు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కవి బెల్లంకొండ శ్రీరాములుకు ఘన సన్మానం

**పెన్ పహాడ్, జూలై 19( విజన్ ఆంధ్ర)**



:సూర్యాపేట పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సాహి త్య సంబరం జరిగింది. ప్రముఖ రచయిత లింగాల శ్రీనివాస్ సృజించిన "అమ్మజ్ఞాపకాలు" పద్య కావ్య పుస్తకావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సభకు తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు డాక్టర్ నాలేశ్వరం శంకరం, వరంగల్ ప్రముఖ సాహితీవేత్త పంతంగి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండలంలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కవి బెల్లంకొండ శ్రీరాములును సభాముఖంగా ఘనంగా సన్మానించారు.శ్రీరాములు తాము నూతనంగా ముద్రించిన సాహిత్య రచనల పుస్తకాలను ముఖ్య అతిథులకు బహూకరించి, వారి ఆశీస్సులు అందుకున్నారు. నాణ్యమైన సాహిత్య విలువలతో కూడిన పుస్తకాలను సమాజానికి అందించినందుకు గాను అతిథులు ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## వర్షాల కోసం పశుపాత వరుణ యాగం

**యాదగిరిగుట్ట, జూలై 19(విజన్ఆంధ్ర)**

రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి అనుబంధమైన శివాలయంలో ఈనెల 20 నుంచి 23 వరకు పశుపాత వరుణ యాగం నిర్వహించనున్నట్లు దేవస్థాన ఈవో జై భవాని శంకర్ తెలిపారు.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక యాగాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, సకాలంలో వర్షాలు కురవడం, పంటలు సమృద్ధిగా పండడం, రైతులు సుభిక్షంగా ఉండాలని సంకల్పించి వేద పండితుల ఆధ్వర్యంలో యాగాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 3రోజుల పాటు జరిగే ఈ యాగంలో ప్రత్యేక హోమాలు, రుద్రాభిషేకాలు, వేదపారాయణం, వరుణ దేవతకు ప్రత్యేక పూజలు, చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగాన్ని విజయవంతం చేయాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది.

## నూతన ఎస్ఐకి సన్మానం

**మునుగోడు, జూలై 19 (విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల పరిధిలోని రావిగూడెం గ్రామ సర్పంచ్ వరికుప్పల భువనేశ్వరి విజయ్ కుమార్ ఆదివారం రోజున గ్రామ పెద్దలతో కలిసి పట్టణ స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శోభన్ బాబు నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.